క్లుప్తంగా

నేడు తెనాలి పట్టణంలో రోడ్ షో

తెనాలి అర్బన్: ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్‌సీపీ తెనాలి నియోజకవర్గ అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం 4 గంటలకు తెనాలి పట్టణ పరిధిలోని 7,12, 13, 14, 15 వార్డుల్లో రోడ్ షో నిర్వహించనున్నట్లు పార్టీ కార్యాలయ వర్గాలు తెలిపాయి. రోడ్ షోలో ఎమ్మెల్యే అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ పాల్గొంటారని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

23న తెనాలిలో కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభ



తెనాలి అర్బన్ : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల మంగళవారం సాయంత్రం తెనాలి రానున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు లింగంశెట్టి ఈశ్వరరావు, తెనాలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చందు సాంబశివుడు తెలిపారు. మారీసుపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సాయంత్రం 7గంటలకు మార్కెట్ సెంటర్‌లో బహిరంగ సభ జరుగుతుందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో తెనాలి పట్టణ, మండల, కొల్లిపర మండలాల అధ్యక్షులు పొన్నూరు నాగ సూర్యశిధరరావు, కర్లపూడి బుల్లయ్య, సిద్దెల రామకృష్ణ, నాయకులు పున్నారావు, మల్లవరపు ప్రసాద్, శివకుమార్ పాల్గొన్నారు.

సంక్షేమ రథసారథి సీఎం జగన్

– ఎమ్మెల్యే సతీమణి పుష్ప, మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక



తెనాలి అర్బన్: సంక్షేమ రథసారథి సీఎం జగన్ అని, వచ్చే ఎన్నికల్లో ఆయనను మరోసారి గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ సతీమణి పుష్ప, మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక కోరారు. పట్టణంలోని 33వ వార్డులోని బాలాజీరావుపేటలో ఆదివారం సాయంత్రం వారు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని, అభివృద్ధిని తెలియజేసి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మొగల్ అహ్మద్ బేగ్, వైఎస్సార్‌సీపీ నాయకులు అక్కిదాసు బాబి, లంక శ్రీరాములు, జె.నాగమోహన్, సిహెచ్.శ్రీను, షేక్ కౌసర్, మొగల్ ఫజల్ బేగ్, షేక్ గౌస్, షేక్ బాజీ, షేక్ అమీర్, షేక్ హత్తో, షేక్ వసీమ్, షేక్ జరీనా, షేక్ వహిదా, పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనండి



తెనాలి అర్బన్: కాంగ్రెస్ పార్టీ తెనాలి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నానని, సోమవారం ఉదయం 11 గంటలకు నామినేషన్ దాఖలు చేయనున్నట్లు షేక్ బషీర్ తెలిపారు. మారీసుపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ వాదులందరూ పెద్ద సంఖ్యలో నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. మంగళవారం సాయంత్రం కాంగ్రెస్ చీఫ్ షర్మిల తెనాలిలో పర్యటించనున్నదని, అందరూ ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పొన్నూరు నాగసూర్యశిధరరావు, పెనుగొండ శివకుమార్, వేజండ్ల శంకరరావు, స్టీవెన్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఏసు మంచి కాపరి

ఫిరంగిపురం: దయామయుడు ఏసుక్రీస్తు మంచి కాపరి అని సహాయవిచారణ గురువులు ఆర్.అనిల్‌కుమార్ అన్నారు. బాల ఏసుదేవాలయంలో దైవపిలుపుల ఆదివారం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన వాక్యోపదేశం చేస్తూ నా గొర్రెలు నాస్వరమును వింటాయని ఏసుక్రీస్తు పలికాడని చెప్పారు. దేవుడి స్వరమును వినాలంటే మన మనస్సును క్రీస్తు వైపునకు లగ్నం చేయాలని దానిద్వారా ఆయన ఆశీస్సులు లభిస్తాయని తెలిపారు. దేవుడు ఇచ్చిన దానిని ఆయనకే మనం తిరిగి సమర్పించాలన్నారు. గురువిద్యార్థులు ఆప్రభువు మందలోని వారుగా జీవించాలని చెప్పారు. అనంతరం దివ్య పూజాబలి నిర్వహించారు. కార్యక్రమంలో విచారణ గురువులు పి.బాలస్వామి, డీకేఎస్ బాల పాల్గొన్నారు.

ప్రజల ముంగిటకే పాలన

- సేవాలయాలుగా గ్రామ సచివాలయాలు
- ప్రజలకు అందుబాటులో అన్ని సేవలు
- మండలంలో 17 సచివాలయాల నిర్మాణం



సంగంజాగర్లమూడిలో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం



జగ్గడిగుంటపాలెంలోని గ్రామ సచివాలయ భవనం

తెనాలి రూరల్: తెనాలి మండలం మల్లెపాడుకు చెందిన పినపాటి జగదీష్‌బాబు గత టీడీపీ ప్రభుత్వ హయాంలో తమ సొంత స్థలంలో ఇల్లు నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్నాడు. ఆన్‌లైన్ వరకు చేశారే కాని జన్మభూమి కమిటీ ఇంటి నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయనివ్వలేదు. 2019లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామ సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను ఏర్పాటు చేయడంతో వలంటీర్ ద్వారా గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేసుకోగా, 2020లో ఇల్లు మంజూరైంది. వెంటనే పనులు ప్రారంభించి ఇప్పుడు సొంతింటిలో నివసిస్తున్నారు. ఇలా టీడీపీ ప్రభుత్వంలో అర్హత ఉన్నా కూడా సంక్షేమ ఫలాలు దక్కని ఎంతో మందికి వలంటీర్లు, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా లబ్ధి చేకూరుతోంది. ప్రజల ముంగిటకే పాలనను తీసుకు వచ్చి అన్ని ప్రభుత్వ సేవలను అందిస్తూ గ్రామ, వార్డు సచివాలయాలు ప్రజలకు సేవాలయాలుగా మారాయి. అవసమైన మేర సిబ్బంది, వారికి చేదోడుగా వలంటీర్లు లబ్ధిదారుల ఇంటి వద్దకే వచ్చి సేవలు అందిస్తున్నారు. అంతేకాక అవసరమైన వారి వద్దకే వెళ్లి సంక్షేమ లబ్ధి అందేలా చూస్తున్నాయి సచివాలయాలు. గ్రామ స్వరాజ్యం తీసుకురావాలన్న ఆలోచనతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ/వార్డు సచివాలయాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ప్రతి రెండు వేల జనాభాకు ఒక సచివాలయం ఏర్పాటు చేశారు. సచివాలయాల్లో 10–12 శాఖల అధికారులను నియమించారు. ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఇక ప్రజలకు ఏ అవసరమొచ్చినా వారి గ్రామాల్లోనే సేవలు పొందేలా వాటిని తీర్చిదిద్దారు. దీంతో సచివాలయాలకు దేశంలో మంచి పేరు ప్రతిష్టలు వచ్చాయి. సచివాలయాలు ప్రజలకు సేవా నిలయాలుగా మారాయి.

ప్రజల ముంగిటకే సేవలు : సచివాలయాల ఏర్పాటుతో ప్రజల మంగిటకే పాలన అనే నినాదం నిజమైంది. గత పాలకులు ఎప్పుడో ఒక సారి వచ్చి ఇంటి వద్దకే పాలన అందిస్తున్నామని గొప్పలు చెప్పుకునే వారు. కానీ జగనన్న ప్రభ/త్వం పక్కాగా ఇంటి వద్దకే పాలన అందిస్తోంది. వలంటీర్‌వ్యవస్థ ద్వారా పింఛన్, రేషన్, ఇతర పథకమైనా నేరుగా ఇంటి వద్దకే పంపిస్తోంది. ప్రజలు ఈ వ్యవస్థకు జేజేలు పలుకుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వేల సంఖ్యలో సచివాలయాలను ఏర్పాటు చేయాలంటే వేల కోట్లతో కూడుకున్న ప్రాజెక్ట్, అయినప్పటికీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రతి రెండు వేల జనాభాకు సచివాలయం నిర్మించారు. అందులో ఉద్యోగులను నియమించి ఫర్నిచర్ ఏర్పాటు చేయడం తలకు మించిన భారమైనా లెక్క చేయకుండా వాటన్నింటినీ చకచకా పూర్తి చేయిస్తూ వినియోగంలోకి తీసుకువచ్చి ప్రజల మన్ననలు పొందుతున్నారు. సీఎం జగన్ తీసుకున్న నిర్ణయం సాహసోపేతయని ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేయడంతో పాటు తమకు అందుతున్న సేవల పట్ల కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

సచివాలయాల్లో సేవలు ఇవీ : సచివాలయాల్లో ప్రభుత్వానికి సంబంధించి వందల రకాల సేవలు అందుతున్నాయి. నవరత్నాలకు సంబంధించిన పింఛన్ పంపిణీ, చేదోడు, చేయూత, అందరికీ ఇళ్లు, మ్యుటేషన్, భూముల రీసర్వే, జనన, మరణ ధృవీకరణ పత్రాలు, పీఎం కిసాన్ తదితర పథకాలను వలంటీర్ల ద్వారా నేరుగా లబ్ధిదారులకు అందజేస్తున్నారు. గతంలో రేషన్ కార్డు, ఇంటి స్థలాలవంటి ఏ పథకం కావాలన్నా మండల కేంద్రానికి కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చేది. ఇప్పుడు అలాంటి ఇబ్బంది లేకుండా తమ గ్రామంలోనే అన్ని సేవలు పొందుతున్నామని ప్రజలు సచివాలయాల పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

తెనాలి మండలంలో సచివాలయాలు ఇలా : ప్రభుత్వం ఒక్కో సచివాలయ నిర్మాణానికి రూ. 43.60లక్షలు కేటాయిస్తోంది. అవసరాన్ని బట్టి మరో రూ. ఐదు లక్షల వరకు స్థానిక శాసనసభ్యులు వెచ్చిస్తున్నారు. తెనాలి మండలంలోని 18 గ్రామాలకు గాను 17 గ్రామ సచివాలయ భవనాల నిర్మాణం జరిగింది. కఠెవరంలో గ్రామసచివాలయం–2 అద్దె భవనంలో నడుస్తోంది.

పెదరావూరు	–	2
కఠెవరం	–	2
అంగలకుదురు	–	2
నందివెలుగు	–	2
మల్లెపాడు, చావావారిపాలెం	–	1
నేలపాడు,తేలప్రోలు	–	1
కోపల్లె,గుడివాడ	–	1
బుర్రిపాలెం	–	1
జగ్గడిగుంటపాలెం	–	1
సంగంజాగర్లమూడి	–	1
కొలకలూరు	–	3

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం



గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం. ప్రజలకు అవసరమైన సేవలన్నీ వీటి ద్వారానే వారి గ్రామాల్లోనే అభిస్తున్నాయి. ఇప్పటు ఏ ఒక్కరూ మండలం కేంద్రానికి రావాల్సిన అవసరం లేదు. మాకు గత టీడీపీ హయాంలో ఇల్లు మంజూరు ఆపేయగా, వలంటీర్, గ్రామ సచివాలయాల ద్వారా ఇల్లు మంజూరవగా మా సొంత స్థలంలో నిర్మాణం పూర్తి చేసుకున్నాం. – పినపాటి జగదీష్‌బాబు, మల్లెపాడు

సచివాలయాల్లో ప్రజలకు సేవలు భేష్



గ్రామ సచివాలయాలు ప్రజల సేవా కేంద్రాలుగా మారాయి. అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటున్నారు. ప్రజలకు అవసరమైన సేవలను వలంటీర్లు వారి ఇళ్లకే వెళ్లి అందిస్తున్నారు. అర్జీలు పెట్టుకుంటూ మండల కేంద్రం/మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పని లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయి. – గారోజు యుగంధర్, తెనాలి

సచివాలయాల ద్వారా మెరుగైన సేవలు



గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయి. ప్రభుత్వ పథకాల అర్హులను గుర్తించడంలో వలంటీర్లు బాధ్యతగా వ్యవహరిస్తున్నారు. గ్రామ సచివాలయాల సిబ్బంది వారికి పథకాలు వర్తించేలా తగిన చర్యలు తీసుకుంటున్నారు. సచివాలయాల ద్వారా అందరికీ త్వరితగతిన సేవలు అందుతున్నాయి. – షేక్ యజ్దాని, తెనాలి

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు



మంగళగిరి: నియోజకవర్గ కేంద్రం మంగళగిరిలో ట్రాఫిక్ సమస్యను నియంత్రించే దిశగా అర్బన్ సీఐ శ్రీనివాసరావు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా నగరంలోని సమస్యాత్మక ప్రాంతాల్లో వేగ నియంత్రణ బోర్డులు ఏర్పాటు చేయిస్తున్నారు. ప్రధాన రహదారి గౌతమబుద్ధా రోడ్డును విస్తరించినప్పటికీ సమస్యాత్మక ప్రాంతాల్లోని ప్రధాన కూడళ్లలో వేగ నియంత్రణ బోర్డులు ఏర్పాటు చేయలేదు. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతూ ప్రజలు, వాహనదారులు గాయాల పాలవుతున్నారు. పలు సందర్భాల్లో జరిగిన ప్రమాదాల్లో పలువురు మృతి చెందిన ఘటనలు లేకపోలేదు. ప్రమాదాలను నివారించాలంటే వేగనియంత్రణను అదుపు చేయాల్సిన అవసరం ఉందని పోలీసు లు గుర్తించారు. వేగ నియంత్రణ బోర్డులను ఏర్పాటు చేస్తే మేలని అర్బన్ సీఐ శ్రీనివాసరావు భావించారు. ప్రమాదాలను నివారించడం ద్వారా ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించడమే లక్ష్యమని సీఐ తెలిపారు.

చంద్రబాబుపై పోలీసులకు ఫిర్యాదు!

మంగళగిరి: అమరావతి రైతుల ఉద్యమం నా ఆలోచనకు ప్రతి రూపమని, అయినా చంద్రబాబు తనను పట్టించుకోవడం లేదని పొలిటికల్ కన్సల్టెంట్ పోలవరపు రాకేష్‌కుమార్ విమర్శించారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తనను సంప్రదించకుండా ఉద్యమం చేపట్టడంపై శనివారం మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్సీ అశోక్ కుమార్, ఏపీ రాజగోపాల్‌పై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

వైఎస్సార్‌సీపీకి ఓటు వేసేందుకు ప్రజలు సిద్ధం



ఎమ్మెల్యే అభ్యర్థి శివకుమార్‌కు హారతి ఇస్తున్న మహిళ

- ఎమ్మెల్యే అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్
- ఎన్నికల ప్రచారానికి అపూర్వ స్పందన

తెనాలి అర్బన్: ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ప్రజలు ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఆ పార్టీ తెనాలి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ ధీమా వ్యక్తం చేశారు. పట్టణంలోని 4వ వార్డులో ఆదివారం సాయంత్రం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ వార్డు నాయకులు షేక్ నాగూర్, చంద్రశేఖర్‌రెడ్డి, దేసు శ్రీనివాసరావు, రెడ్డి రమణమ్మలు స్వాగతం పలికారు. అక్కడి నుంచి వార్డుల్లో రోడ్ షో నిర్వహించారు. అక్కడి నుంచి 3వ వార్డుకు రోడ్ షో చేరుకోవడంతో వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ ఆవుల కోటయ్య పార్టీ నాయకులతో కలసి స్వాగతం పలికారు. ఐదో వార్డులో వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ తోట రఘురామ్, కో–ఆప్షన్ సభ్యుడు పెచ్చింగ్ సుభానీ ఆయనకు స్వాగతం పలికారు. 6వ వార్డుకు రోడ్ షో చేరుకోవడంతో వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌ఛార్జిలు పోతిరెడ్డి హేమలత, పోతిరెడ్డి నాగరాజు, నీలి అజయ్‌కుమార్ స్వాగతం పలికారు. వార్డులోని పలు వీధుల్లో రోడ్ షో నిర్వహించి 38వ వార్డుకు చేరుకున్నారు. వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ వీర్లపాటి విజయలక్ష్మి, పెసర్లంక రమణ, వార్డు నాయకులు స్వాగతం పలికారు. తెనాలి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు మందపాటి శేషగిరిరావు, కౌన్సిలర్లు గుంటూరు కోటేశ్వరరావు, పేరం సంజీవరెడ్డి, యాతాటి అనిల్, వైఎస్సార్‌సీపీ నాయకులు బొమ్ము నాగిరెడ్డి, బూరెల దుర్గా, మన్నవ ప్రభాకర్, తాడిబోయిన రమేష్; కాళిదాసు వెంకటేశ్వరరావు, కాళిదాసు వెంకటసత్యం, టెక్స్ బాల, టోపీ సుభానీ, శానంపూడి రఘురామిరెడ్డి, కొడాలి క్రాంతి కిరణ్, వేజండ్ల శ్రీకాంత్, కోలా వాసు, చుక్కా ఆనంద్, చుండూరు వెంకటేశ్వరరావు, కొమ్ము రాయల్, కఠారి హరీష్, కఠెవరం సర్పంచ్ బాషా, సంకురు బుజ్జిబాబు, గొర్రెపాటి వేణుగోపాల్‌రెడ్డి, కాకి దేవసహాయం, జలగం రామకృష్ణ, మల్లిబోయిన రాము, ఆరిగ చంద్రారెడ్డి, బాలరాజు, రావి శ్రీనివాసరావు, కోగంటి ఆషు, పినపాటి అనిల్‌కుమార్, పినపాటి గంగయ్య, కుక్కల ముక్తేశ్వరరావు, తట్టుకుళ్ళ ఆశోక్‌యాదవ్, పినపాటి నీరంజన్, అక్కిదాసు కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో కొనసాగుతున్న చేరికలు



తెనాలి : సార్వత్రిక ఎన్నికలకు ముహూర్తం సమీపిస్తున్నకొద్దీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరికలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు అక్కిదాసు కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో పట్టణ తెలుగు యువత మాజీ అధ్యక్షుడు జూపల్లి వంశీ, ఆయన మిత్రబృందం టీడీపీ, జనసేనకు చెందిన వందమంది కార్యకర్తలు ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక గంగానమ్మపేటలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో తెనాలి అసెంబ్లీ అభ్యర్థి, సిటింగ్ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ వీరికి పార్టీ కండువాలను కప్పి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి .జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పరిపాలన, నియోజకవర్గంలో ఎమ్మెల్యే అందించిన సంక్షేమానికి ఆకర్షితులై పార్టీలో చేరినట్టు జూపల్లి వంశీ చెప్పారు. నియోజకవర్గంలో నిత్యం అందుబాటులో ఉండే నాయకుడిని, పేద, మధ్యతరగతి వర్గాల ప్రజల బాగుకోరే ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలనేది తమ భావనగా చెప్పారు. ప్రస్తుత ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా పని చేస్తామని స్పష్టంచేశారు. చేరికకు ముందు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ గుంటూరు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పోస్ట్ ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం

కుంచవరంలో వివిధ నిర్మాణాల ప్రారంభంలో ప్రముఖులు



మానవత ప్రాంగణం ప్రారంభోత్సవంలో అతిథులు

కుంచవరం(తెనాలి): సేవే పరమావధిగా భావిస్తూ స్వచ్ఛంద సేవను నిత్యం ఆచరిస్తున్న పోస్ట్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రాంగణాన్ని నిర్మించడం అభినందనీయమని మానవత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, పలువురు ప్రముఖులు ప్రశంసించారు. 'పోస్ట్' సంస్థ ఆధ్వర్యంలో తెనాలి సమీపంలోని కొల్లిపర మండల గ్రామం కుంచవరంలో విశాలమైన ప్రాంగణంలో నిర్మించిన గోశాల, వృద్ధాశ్రమం, మహిళా సాధికారిక కేంద్రం, కాంపిటీటివ్ లైబ్రరీ హాలు, మానవత ప్రాంగణం ప్రారంభోత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. నూతనంగా చేపట్టనున్న నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. సంస్థ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దేవతామూర్తుల విగ్రహాలను అతిథులు ఆవిష్కరించారు. సర్వమత ప్రార్థనల అనంతరం మానవత సంస్థ ప్రాంగణాన్ని వ్యవస్థాపకుడు రామచంద్రారెడ్డి, తెనాలి రీజినల్ ఛైర్మన్ కొత్త సుబ్రహ్మణ్యం, తెనాలి చైర్మన్ డాక్టర్ కొలసాని రామ్‌చంద్ ప్రారంభించారు. ట్రస్ట్ నిర్వాహకులు తన్నీరు శ్రీనివాసబాబు, నాగమల్లేశ్వరిదేవి దంపతులను అభినందించారు. పోస్టల్ శాఖలో ఉద్యోగ విరమణ చేసిన శ్రీనివాసబాబు దంపతులు పోస్ట్ సంస్థతో ఎన్నో ఏళ్లుగా మహిళా బ్యాంక్, మహిళా సాధికారత, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను నిర్వహిస్తూ ఎందరికో ఉపాధిని కల్పిస్తుండటం గొప్ప విషయమన్నారు. 'మానవత' కార్యదర్శిగా కుంచవరంలోని ట్రస్ట్ ప్రాంగణంలో ఆ సంస్థకో కేంద్రాన్ని నిర్మించి, స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రంగా తీర్చిదిద్దనున్నారని చెప్పారు. మధ్యతరగతి కుటుంబానికి చెందిన శ్రీనివాసరావు దంపతులు సేవలు అనితర సాధ్యమని కొనియాడారు. ఇతర అతిథులు ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి, డీఎల్ కాంతారావు, ఉగ్గిరాల సీతారామయ్య, దాత అంకిరెడ్డి సాంబశివరావు, డీఎస్‌వీఆర్ మూర్తి, వజ్రాల రామలింగాచారి, కమ్మెల రజిని, ఉప్పు రత్తయ్య, కళ్యాణం శ్రీనివాసరావు, కూరపాటి కళ్యాణి, డాక్టర్ తన్నీరు కళ్యాణ్‌కుమార్, కొండముది రమేష్‌బాబు, పోస్టల్ శాఖ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, వివిధ సామాజికసేవారంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలకు సహకరిస్తున్న మానవతావాదులకు తన్నీరు శ్రీనివాసబాబు, మల్లీశ్వరిదేవి దంపతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

సంక్షేమాన్ని అందించిన పాలనకే పట్టం కట్టండి

- గుంటూరు ఎంపీ అభ్యర్థిగా టీడీపీకి స్థానికులు దొరకటం లేదు
- ఎక్కడెక్కడి నుంచో సంపన్నులను తీసుకు వస్తున్నారు
- గత ఎంపీలాగే ఎన్నికల తర్వాత వీరూ కనిపించరు
- రోడ్‌షోలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కిలారి వెంకట రోశయ్య, అన్నాబత్తుని శివకుమార్



రోడ్‌షోలో కిలారి వెంకట రోశయ్య, అన్నాబత్తుని శివకుమార్

తెనాలి: గుంటూరు ఎంపీ అభ్యర్థిగా పోటీకి తెలుగుదేశం పార్టీకి స్థానికులు దొరకటం లేదని గతంలో చిత్తూరు పారిశ్రామికవేత్తను తీసుకువచ్చారని, ఇప్పుడు అమెరికాలో ఉండే ఎన్నారైను తీసుకువచ్చారని వైఎస్సార్‌సీపీ గుంటూరు ఎంపీ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానికంగా ఉంటూ పొన్నూరు నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసిన అనుభవం కలిగిన తాను కావాలా? అమెరికాలో ఉండే వ్యక్తి కావాలా? అన్నది ఓటర్లు ఆలోచించాలని కోరారు. తెనాలి రూరల్ మండలం జాకీర్‌హుస్సేన్ నగర్ నుంచి కొలకలూరు వరకు జరిగిన రోడ్‌షోలో మీడియాతో మాట్లాడారు. గతంలో ఎంపీగా చేసిన గల్లా జయదేవ్ ప్రజలకు కనిపించకుండా పోయారని గుర్తుచేశారు. మళ్లీ ఇప్పుడు తీసుకువచ్చిన ఎన్నారై ఎన్నికల తర్వాత అమెరికా వెళ్లిపోతారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇంతటి ప్రజాబలంతో ఎన్నికలకు వెళుతున్న రాజకీయ పార్టీ మరొకటి లేదన్నారు. సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికీ చేరువయ్యామని, పేదరికాన్ని 13 నుండి 6 శాతానికి తగ్గించగలగడం అపూర్వమన్నారు. మీ కుటుంబానికి మేలు జరిగితేనే ఓటు వేయమని అడుగుతున్న నాయకుడు దేశంలో జగన్ మోహన్‌రెడ్డి ఒక్కరేనని, అదే మాటను చంద్రబాబు చెప్పగలరా అంటూ రోశయ్య ప్రశ్నించారు. తెనాలి ఎమ్మెల్యే, అసెంబ్లీ అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో నియోజకవర్గంలో అందించిన సంక్షేమానికి ఆయా వర్గాల ప్రజలు తనను ఎంతగానో ఆదరిస్తున్నారని చెప్పారు. దాదాపు 30 పైగా కులాలు జీవిస్తున్న కొలకలూరు గ్రామంలో ప్రజాదరణే ఇందుకు నిదర్శనమన్నారు. గత 35 ఏళ్లుగా ఎవరికీ పట్టని అంగలకుదురు–కోపల్లె–గుడివాడ రహదారిని తాను నిర్మించానని చెప్పారు. శాసనసభ్యుడిగా ప్రతి ఇంటికీ సంక్షేమాన్ని అందించి, మళ్లీ గెలిపించాలని కోరుతున్నానని, జనసేన అభ్యర్థి నాదెండ్ల మనోహర్ మీ గ్రామానికి ఏం చేశారో చెప్పాలన్నారు. వైఎస్సార్‌సీపీని తిరిగి అధికారంలోకి తీసుకురావాలని, మరింత సంక్షేమాన్ని అందిస్తానని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ పార్టీ పరిశీలకుడు మందపాటి శేషగిరిరావు, జడ్పీటీసీ పిల్లి ఉమా ప్రణతి, ఎంపీపీ ధర్మరాజుల చెన్నకేశవులు, వైస్ ఎంపీపీ కోడూరి స్వప్న, జిల్లా మార్కెటింగ్ సొసైటీ డైరెక్టర్ ప్రసాదం బాలగురవమ్మ పాల్గొన్నారు.

నాక్ ఏ ప్లస్ ర్యాంక్ సాధనే లక్ష్యం కావాలి

వీసీ ప్రొఫెసర్ రాజశేఖర్

ఏఎన్‌యూ: న్యాక్ (నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిడేషన్ కౌన్సిల్) పర్యటన నేపథ్యంలో యూనివర్సిటీలోని అన్ని విభాగాలు సిద్ధంగా ఉండాలని వీసీ ఆచార్య పి.రాజశేఖర్ సూచించారు. యూనివర్సిటీ అధ్యాపకులు, సిబ్బందితో ఆదివారం వీసీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో వీసీ మాట్లాడుతూ ఈనెల 24 నుంచి 26వ తేదీ వరకు నాక్ సభ్యుల బృందం ఏఎన్‌యూలో పర్యటించనున్న నేపథ్యంలో అన్ని వర్గాలు సంసిద్ధంగా ఉండాలన్నారు. నాక్ పర్యటన కోసం ఇప్పటివరకు విభాగాలు సహకరించిన తీరు అభినందనీయమన్నారు. ఆయా విభాగాలు సాధించిన ప్రగతిని క్షేత్ర స్థాయిలో సమగ్రంగా వివరించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రతి విభాగం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆ విభాగం వివరాలను కమిటీ సభ్యులకు సూచించాలని తెలిపారు. అనంతరం విభాగాల్లో ఉన్న లేబొరేటరీలు, స్మార్ట్ క్లాస్ రూమ్‌లను చూపాలన్నారు. రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ బి.కరుణ, ప్రిన్సిపాల్స్ సీహెచ్ స్వరూపారాణి, సిద్దయ్య, శ్రీనివాసరెడ్డి, ఐక్యూఏసీ కో–ఆర్డినేటర్ ఆచార్య సంధ్యకోల్, అసిస్టెంట్ కో–ఆర్డినేటర్ డాక్టర్ గోపికృష్ణ, డైరెక్టర్లు, విభాగాధిపతులు, కో–ఆర్డినేటర్లు పాల్గొన్నారు.